క్లుప్తంగా

లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేత

తిమ్మాజిపేట: మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు బుధవారం మంజూరు పత్రాలను అధికారులు, నాయకులు అందజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని మాజీ ఎంపీటీసీ లీలావతిలింగం, సీనియర్ నాయకులు శ్రీనివాస్ బహదూర్, ఉస్మాన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, నాయకులు లక్ష్మీనారాయణ, మల్లేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ

వెల్దండ: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను ప్రిన్సిపాల్ గోపాల్‌రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర బోర్డు ఆదేశాల మేరకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో విజయలక్ష్మి, శివప్రసాద్, కళాశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

మండలవాసికి గౌరవ్ సమ్మాన్ అవార్డు

ఉప్పునుంతల: మండల కేంద్రానికి చెందిన వ్యక్తిగత ప్రేరణాత్మక వక్త (మోటివేటర్) మెడమోని మల్లేష్ గౌరవ్ సమ్మాన్ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు ప్రపంచ చారిటీ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లోని ఈసీఎల్‌లో డాక్టర్ ఏఎస్ రావు కమ్యూనిటీ హాల్‌లో అవార్డు అందజేసి సన్మానించారు. స్థానిక యువకుడికి అవార్డు రావడంతో గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, యువకులు మల్లేష్‌ను అభినందించారు.

రేపు మండల స్థాయి కార్యకర్తల సమావేశం

ఉప్పునుంతల: ఈనెల 27న తుమ్మెన్‌పేట స్టేజీ (జిన్‌కుంట కనకాల మైసమ్మ ఆలయం) సమీపంలోని బీఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి కార్యకర్తల సమావేశం శుక్రవారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ హాజరవుతారని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన అధ్యక్షుడు దండు నర్సింహను కాంగ్రెస్ నాయకులు, బేడబుడగ జంగాల నాయకులు బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపాల్‌రావు, రాంప్రసాద్, నారాయణరావు, విష్ణు, సత్యనారాయణ, నాగేష్, కృష్ణయ్య, మల్లిఖార్జున్ , శివరాజేశ్వరావు పాల్గొన్నారు.

ప్రయాణికులకు అన్నదానం



కల్వకుర్తి రూరల్: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో బుధవారం ఆర్యవైశ్య మహాసభ వారి ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా 400 మంది బస్సు ప్రయాణికులకు అన్నదానం చేశారు. పట్టణ సంఘం అధ్యక్షుడు శేఖర్, మండల సంఘం అధ్యక్షుడు ప్రసాద్, అప్పాయి పల్లి శ్రీను, కల్వ రమేష్, ముత్యాలు, గుబ్బ కిషన్, శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులు ఢీ: తప్పిన ప్రమాదం

నాగర్‌కర్నూల్ క్రైం: రెండు ఆర్టీసీ బస్సులు ఢీకొన్న ఘటన జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల వద్ద బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నాగర్‌కర్నూల్ డిపోకు చెందిన పల్లెవెలుగు, తాండూరు డిపోకు చెందిన ఎక్స్‌ప్రెస్ బస్సు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఎవరికి గాయాలు కాకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. బస్సు డ్రైవర్ అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో వెనకనుంచి బస్సును కారు ఢీకొని పాక్షికంగా దెబ్బతింది.

కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎన్నిక

తాడూరు: మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ గ్రామ కమిటీలను ఏర్పాటు చేసినట్లు సింగిల్ విండో అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి తెలిపారు. బుధవారం బలాన్‌పల్లి గ్రామ కమిటీని ఆయన ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 23 గ్రామ పంచాయతీలకు సంబంధించి గ్రామ కమిటీల ఎంపిక కొనసాగుతుందని 12 గ్రామాల్లో ఎంపిక పూర్తి చేశామన్నారు. ఇప్పటివరకు 12 గ్రామాల్లో ఎంపిక పూర్తి అయ్యిందన్నారు. కార్యక్రమంలో నరేందర్‌రెడ్డి, వెంకటయ్య, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న కల్వకుర్తి సీఐ వెంకటరెడ్డి



అమ్రాబాద్‌లో ప్రశంసాపత్రాలు అందజేస్తున్న డీఎస్పీ శ్రీనివాస్

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం



అవగాహన కల్పిస్తున్న కల్వకుర్తి డీఎస్పీ వెంకట్‌రెడ్డి



వెల్దండలో ..



తిమ్మాజిపేటలో..



లింగాలలో..

సాక్షి, నెట్‌వర్క్: నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా బుధవారం పాఠశాలలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కల్వకుర్తి జూనియర్, డిగ్రీ కళాశాలలో డీఎస్పీలు వెంకట్ రెడ్డి, అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు పదర, అమ్రాబాద్ మండల కేంద్రాలలో డీఎస్పీ శ్రీనివాసులు మాట్లాడారు. యువత మత్తుకు బానిస కావొద్దన్నారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని కోరారు. విద్యార్థులు చదువుపై దృష్టి సారించి సమాజానికి ఉపయోగపడే విధంగా ఎదగాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎక్కడైనా మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే 1908 టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. వెల్దండలో సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి, కల్వకుర్తిలో ఎక్సైజ్ సీఐ జిల్లెల్ల వెంకటరెడ్డి, లింగాలలో ఎస్‌ఐ వెంకటేశ్వర్‌గౌడ్, తెలకపల్లిలో ఎస్‌ఐ నరేష్, తిమ్మాజిపేటలో ఎస్‌ఐ హరిప్రసాద్‌రెడ్డి, ఉప్పునుంతలలో ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి హాజరై అవగాహన కల్పించారు.

ఆకస్మిక తనిఖీ



మన్ననూర్: అమ్రాబాద్ మండలం వెంకటేశ్వర్లబావి, మాచారం గ్రామాలోని ఆరోగ్య ఉప కేంద్రాలతో పాటు మన్ననూర్‌లోని పీహెచ్‌సీని జిల్లా ఇమ్యూనేజేషన్ అధికారి రవి కుమార్ నాయక్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాలలో ఇంద్రధనస్సు 3వ విడత వైద్య పరీక్షల నిర్వహణను ఆయన పరిశీలించారు. చిన్నారులకు ఇమ్యూనైజేషన్ ఇంజక్షన్లు, గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న తీరును, కేంద్రాలకు వస్తున్న ఆరోగ్య సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయా ఆరోగ్య కేంద్రాలలోని సిబ్బంది, రోజువారి రోగులకు సంబంధించిన రికార్డులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు సుధాకర్, గౌతమ్, సూపర్‌వైజర్లు మార్తమ్మ, చంద్రకళ, ఏఎన్ఎంలు నీల, పద్మ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జోన్ చైర్మన్‌గా జూలూరు లింగయ్య

కల్వకుర్తి రూరల్: లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు జోన్ చైర్మన్‌గా బుధవారం జూలూరు లింగయ్య ఎన్నికయ్యారు. జిల్లా 320ఏ ఎలక్ట్ గవర్నర్ డాక్టర్ మహేందర్ కుమార్ రెడ్డి ఆయనను ఎంపిక చేశారు. డాక్టర్ దామోదర్ రెడ్డి, జూలూరు రమేష్ బాబు, పాషా తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

బల్మూర్: ఎలాంటి అనుమతి లేకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను బుధవారం పోలీసులు పట్టుకున్నారు. మండలంలోని కొండనాగుల, బల్మూర్‌లో ఇసుక ట్రాక్టర్లను ఆపి పరిశీలించగా డ్రైవర్ల వద్ద ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రాజేందర్ తెలిపారు.

వంట కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

లింగాల: వంట కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎస్.మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూలై 9న నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సంబంధించిన సమ్మె నోటీసును బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం వండుతున్న కార్మికులకు 6 నెలల నుంచి బిల్లులు చెల్లించడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కార్మికులకు రూ.10 వేల వేతనం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ పార్టీ నియోజక వర్గం సమితి ప్రధాన కార్యదర్శి పెర్ముల గోపాల్, కార్మికులు రాములమ్మ, అచ్చమ్మ, శాంతమ్మ, గౌరమ్మ, తారాబాయి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే ఉజ్వల భవిష్యత్

తాడూరు: చదువుతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎస్‌ఐ గురుస్వామి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలన్నారు. అనంతరం విద్యార్థులచే ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే అనుమతులు రద్దు



అక్షర పాఠశాలను తనిఖీ చేస్తున్న ఇన్‌చార్జ్ ఎంఈఓ చంద్రుడు

వెల్దండ: ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు నిబంధనలు ఉల్లంఘిస్తే అనుమతులు రద్దుచేస్తామని ఇన్‌చార్జ్ ఎంఈఓ చంద్రుడు హెచ్చరించారు. బుధవారం మండలంలోని అక్షర కాన్సెప్ట్ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్నట్లు పీడీఎస్‌యూ నాయకుడు సంతోష్ ఫిర్యాదు చేయడంతో ఆయన తనిఖీ చేశారు. పాఠశాలలో పాఠ్యపుస్తకాలు విక్రయించడంతో నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పుస్తకాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పాఠశాలలో తరగతులను పరిశీలించారు. నెమిలిగుండుతండా, గొల్లోనిపల్లి ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. మూత బడిన తుమ్మలకుంటతండా, కంటోనిపల్లి, నెమిలిగుండుతండా, కేస్లీతండాల్లో పాఠశాలలను తిరిగి ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్ఎం దేవేందర్, విష్ణువర్ధన్, సీఆర్పీ అంజ్యా, పీడీఎస్‌యూ నాయకులు ఉన్నారు.

'వాయిస్ ఫోర్ గర్ల్స్' సేవలు అభినందనీయం



విద్యార్థులతో పాఠశాల ప్రిన్సిపాల్, తదితరులు

మన్ననూర్: 'వాయిస్ ఫోర్ గర్ల్స్' సేవలు అభినందనీయం అని ప్రిన్సిపాల్ రూపాదేవి కోరారు. బుధవారం బాలికల సంరక్షణ–భద్రతపై 'దిశ ఆర్గనైజేషన్' ఆధ్వర్యంలో స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో హైదరాబాద్‌కు చెందిన 'వాయిస్ ఫోర్ గర్ల్స్' ఎన్‌జీఓ సభ్యులు శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నాలుగు రోజులుగా శిబిరం నిర్వహిస్తునట్లు వివరించారు. మరో 5 రోజుల పాటు కొనసాగుతుందన్నారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ దేశంలోని ప్రభుత్వ, తక్కువ ధర ప్రైవేటు పాఠశాలల్లోని యుక్త వయస్సు కలిగిన బాలికలకు సాధికారత కల్పించేందుకు ఏడాదిలో మూడు పర్యాయాలు 'వాయిస్ ఫోర్ గర్ల్స్' కృషి చేస్తుందన్నారు. జీవిత నైపుణ్యాలు, కమ్యూనికేషన్, ఆర్థిక అసమానతలు, సామాజిక అన్యాయాలు, లింగ వివక్ష అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సరిత, వినీల, దిశ ఆర్గనైజేషన్ సభ్యులు క్రిస్టీనా, నేహ, దివ్యాంజలి, నీలిగిరి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల నిరాహార దీక్ష



దీక్షలో కూర్చున్న జర్నలిస్టులు

కొల్లాపూర్: నియోజకవర్గంలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని, పక్కా ఇళ్లు కేటాయించాలని టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఆ సంఘం రాష్ట్ర నాయకులు తాటికొండ కృష్ణ, పరిపూర్ణంతో పాటు బీఆర్ఎస్, ఆర్యవైశ్య సంఘం, యాదవజాగృతి సేన, బీజేపీ, ఆదివాసీ సంఘం, టీడీపీ, ఎమ్మార్పీఎస్, ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. దీక్షలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాంచందర్, నియోజకవర్గ కన్వీనర్ జలకం మద్దిలేటి, నాయకులు కురుమయ్య, పీజే నాయుడు, గద్దె వెంకట్రాములు, భానుప్రకాష్, సూర్య రామకృష్ణ, కేశవులు, ఎస్పీ మల్లికార్జున్, కారంగి గోవిందు, డాక్టర్ యుగంధర్, రమణ, శివకుమార్, శ్రీనివాస్ తదితరులు కూర్చున్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీఓ కార్యాలయంలో సిబ్బందికి అందజేశారు.

మూఢనమ్మకాలపై అవగాహన కల్పించాలి

నాగర్‌కర్నూల్ రూరల్: చేతబడి నెపంతో దళితుడు గద్దం కృష్ణయ్యపై దాడి చేసి చెప్పులదండ వేసి ఊరేగించిన వారిని కఠినంగా శిక్షించాలని దళిత హక్కుల పోరాట సమితి డిమాండ్ చేశారు. బుధవారం కలెక్టరేట్ పరిపాలన అధికారి చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఉసేన్, శ్రీను, కృష్ణయ్య, నాగయ్య పాల్గొన్నారు.

కందనూలు: గ్రామాల్లో మూఢనమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు బి. చంద్రశేఖర్ కోరారు. ఈ నెల 21న తిమ్మాజిపేట మండలం చేగుంటలో గద్దం కృష్ణయ్య చేతబడి చేశాడన్నా అనుమానంతో చెప్పుల దండ వేసి ఊరేగించారు. విషయం తెలుసుకున్న జన విజ్ఞాన వేదిక సభ్యులు బుధవారం గ్రామాన్ని సందర్శించారు. గ్రామానికి చెందిన బాలకృష్ణయ్య తరుచుగా అనారోగ్యంబారిన పడుతుండటంతో గద్దం కృష్ణయ్య చేతబడి చేసినట్లు భావించి దాడి చేయడం అమానుషమన్నారు. ప్రజలను చైతన్యం చేయాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు కరుణాకర్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు న్యాయం చేస్తాం

అచ్చంపేట రూరల్: అర్హులైన రైతులందరికీ న్యాయం చేస్తామని తహసీల్దార్ సైదులు అన్నారు. బుధవారం మండలంలోని అక్కారం శివారులోని 115 సర్వే నెంబర్ భూములను అటవీశాఖ అధికారులతో కలిసి రెవెన్యూ అధికారులు పరిశీలించారు. అక్కడి రైతుల సమస్యలను తహసీల్దార్ అడిగి తెలుసుకున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ బాల్‌రాంనాయక్, అటవీశాఖ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

అచ్చంపేట రూరల్: ప్రభుత్వాస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కోరారు. పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రిలో బుధవారం వైద్యులు, వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రి సమన్వయకర్త రామకృష్ణ, సూపరింటెండెంట్ ప్రభు, వైద్యులు మహేష్, ప్రదీప్, బాలాజీ, సిబ్బంది పాల్గొన్నారు.

పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

అచ్చంపేట: అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకష్ణ అన్నారు. బుధవారం బల్మూరు మండలం కొండనాగులలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసి, ఇళ్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్, మండల అభివృద్ధి అధికారి జెట్టి రాఘవులు, హౌసింగ్ ఏఈ నరసింహ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్, సీనియర్ నాయకులు సుధాకర్ గౌడ్, మాజీ ఎంపీపీ అరుణ, మోహన్ రెడ్డి, కాశన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గుప్తనిధుల కోసం తవ్వకాలు

మానవపాడు: మండల కేంద్రం శివారులోని ఆంజనేయస్వామి ఆలయం వెనక గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపిన ఘటన మండలంలో కలకలం సృష్టించింది. బుధవారం అమావాస్యను పురస్కరించుకొని స్వామివారికి పూజలు చేసేందుకు వెళ్లిన భక్తులు ఆలయం ఆవరణలో చేసిన తవ్వకాలను చూసి పోలీసులకు సమాచారం అందించారు. ఏఎస్‌ఐ ఆంజనేయులు ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తామని, త్వరలోనే నిందితులను పట్టుకుంటామన్నారు.

వనపర్తి రూరల్: పెద్దగుమ్మడంలో వ్యసాయ పొలంలో మంగళవారం రాత్రి గుర్తుతెయని వ్యక్తులు గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపారని యజమాని బొల్లి చంద్రశేఖర్ పెబ్బేరు పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేసినట్లు ఎస్సై యుగేంధర్‌రెడ్డి తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. పెబ్బేరు మండలంలోని పెద్దగుమ్మడం గ్రామానికి చెందిన బొల్లి చంద్రశేఖర్ వ్యవసాయ పొలంలో జేసీబీతో తవ్వకాలు చేస్తుండం చూసిన కొంతమంది గ్రామ స్తులు అరవగా అక్కడి నుంచి పారిపోయారు. అక్కడికెళ్లి చూడగా ధరూర్ మండలానికి చెందిన తిమ్మారెడ్డి జేసీబీ డ్రైవర్ ఉన్నాడు. అతడిని పట్టుకొని పొలం యజమానికి సమాచారం ఇచ్చా రు. అతను అక్కడికొచ్చి డ్రైవర్‌ను విచారించగా చిన్న గుమ్మడానికి చెందిన శేఖర్‌రెడ్డి మరికొంత మందితో కలసి గుప్తనిధుల కోసం ముగ్గు వేసి, నిమ్మకాయలు, టెంకాయలు, పూలు, కుంకుమ్మ, పసువుతో క్షుద్రపూజ లు చేసి జేసీబీతో గుంత తవ్వారని డ్రైవర్ చెప్పా డని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారు.రైతు ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

ఎక్సైజ్ అధికారుల దాడులు

వంగూరు: మండలంలోని తిరుమలగిరితండా, తిప్పారెడ్డిపల్లితండా, జాజాలతండా, రంగాపూర్‌తండాల్లో బుధవారం కల్వకుర్తి ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించారు. 800 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. 20 లీటర్ల సారాను పారబోశారు. సారా తయారీదారులపై కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ వెంకట్‌రెడ్డి తెలిపారు. ఎక్సైజ్ అధికారులు వెంకటేశ్వర్‌రెడ్డి, సిబ్బంది నర్యా, రఘు తదితరులు పాల్గొన్నారు.

పాలెం డిగ్రీ విద్యార్థులకు గోల్డ్ మెడల్

బిజినేపల్లి: తెలంగాణ యాంటీ నార్కొటిక్స్ డ్రగ్స్ ఆధ్వర్యంలో వివిధ అంశాలపై నిర్వహించిన పోటీల్లో పాలెం వేంకటేశ్వర ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్‌ను అందజేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.రాములు తెలిపారు. బుధవారం విద్యార్థులకు మెడల్స్‌ను అందజేశారు. అధ్యాపక సిబ్బంది శివ, నాగరాజు. స్వప్న, సుష్మ, రాధాకుమారి, తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడి

లింగాల: పంటల సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడి సాధించవచ్చని ఏఈఓ భరత్‌కుమార్ అన్నారు. మండలంలోని మాడాపూర్ శివారులో సాగు చేసిన జొన్న పంటను బుధవారం ఆయన పరిశీలించారు. సస్య రక్షణ చర్యల గురించి రైతులకు అవగాహన కల్పించారు. జొన్న పంటకు ప్రస్తుతం లద్దె పురుగు ఆశిస్తుందన్నారు. కార్యక్రమంలో రైతులు శ్రీరాములు, కుర్మయ్య పాల్గొన్నారు.

యువ వికాస పథకం అమలు చేయాలి

నాగర్‌కర్నూల్ రూరల్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకాన్ని వెంటనే అమలు చేయాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోటి రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం డీవైఎఫ్ఐ జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రుణాలు ఇచ్చి నిరుద్యోగులకు అండగా ఉండాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శివవర్మ, సైదు లు బాలునాయక్, రవి, మధు, చంద్రశేఖర్, కుర్మయ్య, సుల్తాన్ రాము శివ పాల్గొన్నారు.

కులవివక్షత రూపుమాపుదాం

నాగర్‌కర్నూల్ రూరల్: గ్రామాల్లో కుల వివక్ష రూపుమాపాల్సిన బాధ్యత అందరిపై ఉందని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్ డిమాండ్ చేశారు. బుధవారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయంలోని సూపరింటెండెంట్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించాలన్నారు. పీర్ల దగ్గర, ఆలయంలోకి రానివ్వకుంగా అడ్డుకుంటున్న అగ్రకులాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రాజు, సుల్తాన్, మహేష్, అంజనేయులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ విడుదల

తాడూరు: మండల కేంద్రంలో ఈ నెల 29న నిర్వహించే పాటల పల్లకీ కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను బుధవారం కళాకారులు కురుమయ్య విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాకారులంతా ఐకమత్యంతో ముందుకు సాగాలన్నారు. కళాకారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రవి, మల్లేష్ పాల్గొన్నారు.

అధికారులు అందుబాటులో ఉండాలి

తిమ్మాజిపేట: గ్రామాల్లో అధికారులు అందుబాటులో ఉండాలని ఏఓ కమల్‌కుమార్ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో వ్యవసాయ అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. కొత్తగా భూములు పట్టా చేసుకున్న రైతుల భూములకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేయాలని సూచించారు. వానాకాలం సీజన్‌లో రైతుల వేసిన పంటల వివరాలు, తదితర అంశాలపై సమీక్షించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి వారి సందేహాలను నివృత్తి చేయాలన్నారు. సమావేశంలో ఏఈఓలు సాయిరాం, శివసాగర్, నాజీనాస్, ఆయా గ్రామాల ఏఈఓలు పాల్గొన్నారు.

చేయూత పింఛన్లపై అవగాహన

కందనూలు: జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ సమావేశ మందిరంలో బుధవారం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్, పోస్టల్, పంచాయతీ, తదితర సిబ్బందికి చేయూత పింఛన్లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సెర్ప్ డైరెక్టర్ గోపాల్‌రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీపీఓ రామ్మోహన్, డీఆర్‌డీఓ చిన్నఓబులేషు, ఎస్‌పీఎం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అకస్మాత్తుగా రోడ్డుపై పడి యువకుడి మృతి

మన్ననూర్: స్థానిక అంబేడ్కర్ కాలనీకి చెందిన మద్దెల బుచ్చయ్య (36) కొన్ని రోజులుగా అస్వస్థతకు గురికావడంతో చికిత్స కోసం బుధవారం నాగర్‌కర్నూల్‌లోని ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లాడు. పరీక్షించిన వైద్యులు స్కానింగ్ టెస్టు రాయడంతో బయటకు వెళ్లాడు. దీంతో ప్రభుత్వ ఆస్పత్రి పక్కనే ఉన్న ఓ ప్రైవేటు స్కానింగ్ సెంటర్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా అకస్మాత్తుగా రోడ్డుపైనే కింద పడి మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులు బోరున విలపించారు. మృతుడికి భార్య శివలీలతో పాటు ముగ్గురు పిల్లలు ఉన్నారు.

జడ్జిని కలిసిన పోలీసులు

అచ్చంపేట రూరల్: నూతనంగా వచ్చిన అచ్చంపేట జూనియర్ సివిల్ కోర్టు జడ్జి స్పందనను బుధవారం డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ నాగరాజుతో పాటు వివిధ మండలాల ఎస్‌ఐలు, పోలీసు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు. పలు కేసుల వివరాలను వివరించారు. కార్యక్రమంలో ఎస్‌ఐలు విజయభాస్కర్, పవన్‌కుమార్, వెంకట్‌రెడ్డి, కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

అచ్చంపేట రూరల్: ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ఎంఈఓ జీవన్‌కుమార్ హెచ్చరించారు. బుధవారం పట్టణంలోని ఎమ్మార్సీ భవనంలో ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు, హెచ్ఎంలతో సమావేశం నిర్వహించారు. ప్రైవేటు పాఠశాలల్లో అడ్మిషన్ ఫీజులు వసూలు చేయడం, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులు, యూనిఫామ్స్ అమ్మొద్దన్నారు. సెలవు రోజులలో తరగతుల నిర్వహిస్తే చర్యలు తప్పవన్నారు. యూడైస్ పోర్టల్‌లో విద్యార్థుల వివరాలు, ఉపాధ్యాయుల వివరాలు ఎంట్రీ చేయాలన్నారు. ఆయన వెంట సిబ్బంది, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

కొల్లాపూర్: పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో అమావాస్య సందర్భంగా అఖిల భారత అయ్యప్పదీక్షా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్పస్వామి తోపాటు, అభయ ఆంజనేయ స్వామి విగ్రహానికి అభిషేకాలు నిర్వహించారు. యాయి బాలయ్యశెట్టి అన్నదానం చేశారు. సాయి బాబుశెట్టి, ఆకుతోట రాజశేఖర్, సుదర్శన్‌శెట్టి, గోవిందు, విజయ్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, రాముసుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.